

# లా పరీక్ష

* "రామ్‌కుమార్" *

కొడుకు రెండుసార్లు వరుసగ 'లా' తప్పేటికి తండ్రికి కొంచెం విచారంకల్గింది. పెళ్లాన్ని పిల్చి "వాడు 'లా' పట్టా వచ్చేవరకు పెళ్ళిచెయ్యాలని నాకు లేనేలేదు. నేనూ ఒక అత్తవవుదామనేకాని, వాడిచదువు సంగతేమీ ఆలోచించలేదు. హారతులు పట్టే అమ్మాయిగారి ప్రయోజకత్వానికి."

"పెద్దగొడవ చేస్తున్నారు! ఎవరి కొడుకులు ప్రపంచంమీద పరీక్షలు తప్పటంలేదు పాపం వాడేం చదువులో లోపంచేసేడు. అదృష్టం వుండాలి దేనికయినా" అంది తల్లి.

"ఎప్పుడుచూడు పెళ్లాంతో బాతాఖానీ. చదవటానికి సమయం యెక్కడ, పైగా యిరవయినాలుగుగంటలు, రేడియో, భార్యారత్నంతో కారమ్స్ సాయంత్రం మోటారుమీద షికార్లు, మరి పరీక్షెలా అవుతాడు!"

"మీసంగతి కొంచం జ్ఞప్తికి తెచ్చుకోండి. నేను కాపరానికి రావడంమొదలు, నన్నెప్పుడు మీరు ఒదిలున్నారు? ఎలాగయితేనే కష్టంమీద పరీక్ష తప్పగా, తప్పగా బి. ఎ. పరీక్షయారు!"

"ఎలాగో నాజీవితంకి యిక తకరులేదు. నాతో వాడికి సాటితెస్తావెందుకు? వాడు బాగుపడ్డం నీకిష్టంలేదా చెప్పు"

"రెండుసార్లు తప్పేడని పెద్దరాద్ధాంతం చేస్తున్నారు. భగవంతుడిదయ యుండాలికాని, వాడికి మటుకు ఏంలోటు చెప్పండి."

"కాళ్ళదగ్గరికి వుద్యోగాలు వచ్చేరోజులు పోయాయి. లా శాస్త్రవృత్తిచేస్తే ఏదో ఒక కంపెనీలో ఉద్యోగం చేయించాలని నేచూస్తూంటే నువ్వోకర్తివి వాడ్ని వెనకేసుకువస్తావు. ఇది వాడి జీవితానికికూడ పరీక్ష. ఈమారు తప్పేడా యిక లాభంలేదు."

తల్లికి అర్థంకాలేదు తండ్రిమాటలు. "అయితే మీరనేదేమిటి? ఇప్పుడేం చెయ్యమన్నారు?"

"ఆఁ ఏంలేదు. పరీక్షయేదాక కోడల్ని పుట్టింటికి పంపేయి, పరీక్షలయ్యాక సుందరుడు పెళ్ళాన్ని తీసికొస్తాడు."

తల్లికీను తోచిందికాదు, కోడల్ని పుట్టింటికి పంపడం సుతరామూ యిష్టంలేదు. భర్తనోటంట వచ్చింది జరగాల్సిందే, తనేం చేస్తుంది పాపం,

కోడలు వీరి సంభాషణ తలుపుచాటునుండి వింది. గాజులు చప్పుడుదానికొక దర్శనం.

టీట్రే తీసికొని వచ్చి మామబల్లమీగుంచి మాటాడకుండా వెళ్ళిపోయింది.

టీ కప్పులకేసి చూస్తూ, దీర్ఘంగా ఆలోచించి "బహుశా కోడలు వినుంటుంది" అన్నాడు.

"వినదు! ఇంకొంచెం నేను దిగిమాట్లాడితే సరి వినకుండావుంటుంది. ఏమనుకుంటుందో, ఏమో, మనస్సులో కొంచం యిప్పుడు పశ్చాత్తాపపడ్డాడు. కోపాన్నంతా కాలుస్తున్న చెరూటీ పయిని కేంద్రీకరించి, దాన్ని అవతల పారేసి, టీకప్పు మూతిదగ్గర పెట్టాలేడోదో, నాలిక చుర్రనకాలింది. అప్పుడర్థం అయింది ప్రొద్దుటత్రాగే పండ్లరసంగాదని, సాయంత్రం టీ అని.

నవ్వాపుకుంటో తల్లి "ఎందుకండీ వేడిది త్రాగి మూతికాల్చుకుంటారు, చల్లారపోయనా!"

"వేడి టీ త్రాగటం ఏంతప్పా!

"నాకేం త్రాగండి, మామూలే కాలుతుంది."

"టీ త్రాగుతే వేడిదే తాగాలి" కాలిన నాలుక చప్పరిస్తూ అన్నాడు.

"మంచిదే, యింకొంచెం వేడిది తెమ్మన్నారా చెప్పండి తెస్తాను"

ఇప్పుడు నిజంగ కోపాన్ని ఆపుకోలేకపోయాడు." చాల్లే వెళ్ళి కక్కణ్ణించి తమాషాలాగుంది!"

"నాకెందుకు నేపోతాను, కాని, ఏంచేసారో అటు చూడండి."

అటు చూసేటప్పటికి, తానుపారేసిన చెరూటు తివాసిమీదపడి ఓ చిన్న ఇండియా మేప్పును తయారు చేసింది. దాన్ని ఎక్కువ ఖరీదిచ్చి జెయిలు నుంచి తెప్పించాడు. కాలుతున్న చుట్టని టీకప్పులో ఆర్పి, ఇందాకటినుంచీ ఏడవలేకపోయేవు, సంతోషమయిందా, యిక వెళ్ళొచ్చు!!

జవాబియ్యడాని కెవరున్నారు వంటింట్లోకి దారితీసింది. పరీక్ష ఫలితాలు పడ్డ పత్రికని అవతల పారేసాడు. అది టప, టప కొట్టుకుని అవతల కెగిరిపోయింది. ఇంకా తాపం అణగలేదు. మరో చెరూటు అంటించాడు. "లేదు, పుట్టింటికిపంపి తీరల్సిందే. వీడి జన్మంతా యిలా తప్పుతూనే ఉంటాడు యిక్కడుంటే."

మామకన్నా పరీక్షపోవటం తనకి బాధించింది. మామ తనని కారణంగ ఎంచుతున్నారు.

సుందర్‌కి లాపరీక్ష ఏడాది. ఏడాది వెనకెళ్లినందుకు విచారంలేదు కాని, తండ్రి అనవసరంగ పరీక్షపోవడానికి తన భార్యకి బాధ్యురాలని నెపం ఆమెమీద నేరాన్ని మోపేడు. భర్తలున్నలికి అర్థం చని స్త్రీలుండరు. తన భార్యకూడ అదే ఆలోచన్లో ఉంది. భర్తపరీక్షలో తప్పటానికి తన యవ్వనమయితే బాధ్యురాలు కాని తానెందుకవుతుంది.

"నువ్వే కారణమని ఎందుకు భావించాలి." అన్నాడు సుందర్.

"నేకాకపోతే మరెవరు, కాపరానికి పూర్వం మరెప్పుడు పరీక్ష తప్పలేదు."

"ఆశ్చర్యమయిన విషయమేముంది."నవ్వుతూ అన్నాడు. నీవంటి ఊర్వసిని భార్యగ బడిసి పరీక్ష నెగ్గితే నాకవమానము కాదు!! అంతకన్న ఘోరమయిన అవమానమేను యిలా ఉంటుంది, పరీక్షలో తప్పడం మన భవిష్య దనుకూలదాంపత్యానికి స్థిరత్వం అని మరువకు."

"ఆస్థిరత్వం గతసంవత్సరమే ఏర్పడింది, ఇక చాలును."

"కోప్పడకు, యీతఫా తప్పితే అడుగు. ఒట్టువేసి చెప్పుతున్నాను" అని నవ్వేడు.

"అన్నీ నవ్వుతాలుగ్గా తీసికుంటే అత్తగారు మామగారు యేమనుకుంటారు?"

"ఏమనుకుంటారు. అబ్బాయి విశ్వవిద్యాలయానికయినా స్వస్తిచెపతాడుగాని, భార్యని వదల లేడు అనుకుంటారు" అని పకాపకా నవ్వేడు.

"ఇక నా కెందుకులెండి"

నవ్వాపుకోలేక సుందర్ భార్యని తనప్రక్కకి లాక్కున్నాడు.

"నాకు నమ్మకంచాలదు. నేనిక్కడున్నంత కాలం మరుపరీక్ష పాసుకావడం సున్న."

"చస్తున్నా హిందులా అర్థం కావటంలేదు. కొంచం బోధపరుద్దూ!"

"అమ్మగారింటికి కొన్నాళ్లు పోతాను పరీక్షలవగానే తిరిగొచ్చేస్తాను. చాలరోజులయింది. వాళ్ళని చూచికూడ"

"ఇది మీమామగారి సలహా కాబోలును."

"ఆయనెందుకు చెప్తారు. నేనే చెపుతున్నాను."

"ఏడాది యెడబాటుయెట్లా, ఇది ఆలోచించలేని విషయం."

కష్టంమీద ఒక ఒప్పందానికి వొచ్చారు. దసరా, దీపావళి, క్రిస్టమసుకి సుందర్ అత్తింటికి వెళ్ళడానికి. పరీక్షలయాక భార్యరావడానికి, ఒప్పందాలమీద రాజీకొచ్చారు.

* * *

భార్యలేకపోవటంవల్ల సమయం గడవడం కష్టమయింది. పేజీలు తిరగవేస్తే అక్షరాలుఅలుక్కుపోయినట్లు అవుతున్నాయి; ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క చిన్న సిరాముద్దలా కనిపించడం మొద


DEPENDABLE PLACE
*For* DELIGHTFUL
DRESS GOODS

BENARES,
BANGALORE,
BENGAL, etc. **SAREES**

SILKS of EVERY STYLE HANDLOOM COTTON SAREES, DHOTIES and other Clothing materials.

**ALL OF THE HIGHEST QUALITY**

**S. R. B. Kuppuswamy Iyer & Son,**

(Formerly:—S. R. BALUSWAMY IYER & SONS)

230, East Marret Street, Madura. 'Phone: 36.

83, Nyneappa Naick Street, P. T. Madras. 'Phone: 3506.

లెట్టాయి. గంటలు గడిచినా ఒకపేజీ అయినా తిప్పడం కష్టమవుతోంది. చదివినా అర్థమయేది తక్కువ. పెళ్ళాం దృష్టికిరావటం మొదలుపెట్టేది.

పడకగదిలో అమెరికా నగ్నదృశ్యాలకి బదులు శివుడు, ఆంజనేయుడు, విఘ్నేశ్వరుడు, చిత్రాలని తండ్రి తగిలించేడు వీళ్ళయిన చదువుసాగడానికి కొంచసాయపడతారేమో అని, కాని సుందర్ పుస్తకాల్లో పేజీలు తిరుగవేస్తూ పెళ్ళాన్ని చూసేవాడు.

ఒకరోజు అర్థరాత్రివరకు లైట్లు మేడమీద చూసి "పెళ్లాం లేకపోతే ఎట్లా చదువుతున్నాడో చూడు" అన్నాడు.

"ఎవరికి తెలుసు, చదువుతున్నాడో లేక భార్యకి ప్రణయలేఖలు వ్రాస్తున్నాడో"

తండ్రి ఒంట్లో సరిలేదుగాని లేకపోతే తెలిసేది. చెరూటు ముట్టించి విషయం మార్చేడు.

కాలం గడచిపోతోంది. దసరా, దీపావళి, క్రిస్టమసుకు అత్తగారింటికిపోయి తిరుగొచ్చాడు. భార్యకి చదువుతున్నాడంటే నమ్మకం చాలలేదు. వూరుకుంటే తనమీద చదువుతున్నట్లు ఒట్టు వేయించుకుంది.

పరీక్షలు పూర్తిఅయేయి. భార్య మెయిల్లో వస్తోందని వైరొచ్చింది. మెయిలుకు యింకా రెండు గంటలు వ్యవధివుంది. గడియారంకేసి చూస్తున్నాడు. పచారు చేస్తున్నాడు. కాలం గడవడం కష్టంగావుంది. వుండలేక కారుమీద స్టేషనుకు బయలుదేరాడు.

రయిలు యెంతకీరాదు. కనుక్కోగా రెండు గంటలు లేటన్నారు. తోచక ప్లాటుఫారముమీద తెగతిరుగుతున్నాడు. జనం గుమిగూడుతున్నారు. స్టేషనుమాష్టరు గదిముందు జనంమూగేరు. సంగతి తెలుసుకోనేటప్పటికి సుందర్‌కి ముచ్చెమటలు పోసేయి, మెయిలు పట్టాలమీదనుండి తప్పి పడిపోయిందని, నష్టంసంగతి యింకా తెలియదని చెప్పారు.

ఇంకేముంది కారేసుకు వెనక్కి బయలుదేరాడు. తోవలో తండ్రిని అనేకవిధాల నిందించేడు. తనకి యీఆవస్తరావడానికి తండ్రే కారణం. తండ్రినుండి తనకి తగినదుస్థితి కల్గింది అనుకుని మనస్థిమితంలేక సరాసరి పరుపుమీద పడి కుమిలి, కుమిలి ఏడుస్తున్నాడు.

తల్లికీసంగతి తెలిసేటప్పటికి మూర్ఛొచ్చింది. మూర్ఛనుండి తేరుకుని నెత్తి నోరూ మొత్తుకుంటూ మీనుంచే ఈ ఘోరవిపత్తు సంభవించింది, లేకుంటే బంగారంలాంటి పిల్లని వైధవ [illegible], పుట్టింటికి పంపేసారు పంపేదాకా నిలువనివ్వలేదు. అని [illegible]త్తింది.

"సంగతేమిటో గొడవచెయ్యక చెప్పు."

"ఏముంది మెయిలు పట్టాలనుండి తప్పిపోయింది. కోడలు—"

"ఏముందిఅని" ఫక్కునవన్వేడు. విచారంతో ఒళ్ళు మండిందామెకు కోడలు ఆ రయిలులోనే బయలుదేరిందని చెప్పింది.

కోడలు మెయిలో కాదువచ్చేది "మెయిలు తప్పింది. అందుచేత పాసంజరులో వస్తున్నానని!" టెలిగ్రాం యిచ్చింది.

"అది యియ్యటం మరచేను," అని తీసి యిచ్చేడు.

కోడలు పాసంజరులో ఒచ్చింది, తండ్రిమళ్ళీ ధూంధాం మంటున్నాడు ఈమారు పరీక్ష తప్పేడు. ఫలితాలపడ్డ పత్రికని కోడలు, చూసి ఫస్టుక్లాసులో భర్తనెంబరు చూసింది.